నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 03 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

## కంకోల్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

**నవతెలంగాణ-మునిపల్లి**



మండలంలోని కంకోల్ గ్రామంలో ముస్లింలు సోదరులు మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్‌ను కలిసిన నీలం మధు

**నవతెలంగాణ-పటాన్‌చెరు**



టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డిని కలిసి మద్దతు కోరారు. ఎన్నికలవేళ తనకు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. తన విజయానికి తమ వంతుగా తోడ్పాటును అందించాలన్నారు. తనకు ఎంపీగా అరుదైన అవకాశాన్నిచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి, తనకు సహకరించిన పెద్దలకు రుణపడి ఉంటానని నీలం మధు పేర్కొన్నారు. తన సంపూర్ణ మద్దత్తు నీలంకు ఉంటుందని డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, మెదక్ ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ దుబ్బాక ఎంపీటీసీ సంజీవరెడ్డి, కౌన్సిలర్ కొల్లూర్ మల్లేష్,నారాయణ రెడ్డి, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**నవతెలంగాణ-పటాన్‌చెరు**

జాతీయ రహదారి పై ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. మండలంలోని కంది, లక్దారం, ఇస్నాపూర్ చౌరస్తా, పటాన్‌చెరు బస్‌స్టాప్ తదితర రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం చేపట్టిన నియంత్రణ చర్యలను స్వయంగా పరిశీలించారు. అనంతరం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రవీందర్‌రెడ్డితో కలిసి ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి రోజు భారీగా ట్రాఫిక్ జామ్ అవుతూ వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యను అధిగమించడానికి సంగారెడ్డి, పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీసులు నూతనంగా యు-టర్న్‌లను ఏర్పాటుచేసి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారిపై మాత్రమే కాకుండా పట్టణాలలో పలు ప్రధాన కూడళ్లలో సిగ్నల్స్ వద్ద ఫ్రీ లెఫ్ట్‌ను ఏర్పాటు చేయడం, తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న కొన్ని యూ-టర్న్‌లను మూసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రావణ్, పటాన్ చెరు ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధులకు సన్మానం

**నవతెలంగాణ-మద్దూరు**



బిఆర్ఎస్ కు ఎంపీ ఎన్నికల్లో ఓటు వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి వేసినట్టే నని భువనగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య సమరయోధులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పెరిగిందని. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవ్వడం ఖాయమని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన తెలిపారు. అంతకుముందు లద్నూర్, వంగపల్లి, రేబర్తి, సలాక్ పూర్, బైరాన్ పల్లి, గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బూర నర్సయ్య గౌడ్, సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్, సిద్దిపే ట జిల్లా కార్యదర్శి కూరెళ్ళ రాజు, బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, మండల అధ్యక్షుడు నాలుసాని భాస్కర్ రెడ్డి, నాయకులు సోగాల మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బెండ మధును పరామర్శించిన హరీశ్‌రావు



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఆయనను పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ తోపాటు మండలానికి చెందిన పలువురు నాయకులు ఆయనను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## రైతులు సమగ్ర పోషణ చేపట్టాలి

**నవతెలంగాణ-మర్కుక్**



రైతులు పంటలలో అధిక దిగుబడులు సాధించాలంటే సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని డా. మాధవి మర్కుక్ రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలియజేశారు. నత్రజని ఎరువులను ఒకేసారి కాకుండా రెండు నుంచి మూడు దఫాలుగా చేసుకోవాలన్నారు. భాస్వర సంబంధిత ఎరువులను పైపాటుగా వేయరాదని, పొటాష్ ఎరువులను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. పంట కోత అనంతరం అవశేషాలను తగలబెట్టరాదని, రోటవేటర్ సహాయంతో భూమిలో కలియదున్నాలన్నారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి , వ్యవసాయ విస్తానధికారి రజనీకాంత్ మరియు విష్ణువర్ధన్, ములుగు డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు ,తదితరులున్నారు.

## ల్యాప్‌టాప్‌ను గెలుచుకున్న శివాని



**నవతెలంగాణ-సిద్దిపేట**

ఇటీవల విడుదలైన ఇంటో్స (ఒలంపియడ్) ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ -3 లో 8వ తరగతి చదువుతున్న శివాని లాప్ టాప్ ను గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో శివానికి లాప్ టాప్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు ఇతర రంగాలలో కూడా ఆసక్తి కనబరచాలని సూచించారు. మూడు సంవత్సరాలు వరుసగా గ్రాండ్ ప్రైజ్ లాప్ టాప్ రావడం, ఎక్కువ మొత్తంలో బహుమతులు గెలుచుకోవడం సంతోషంగా ఉందని అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీ విద్య శ్రీధర్, ఎజియంలు మధు, రాజు, కోఆర్డినేటర నాయుడు, సరితలు విద్యార్థినీని అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ హనుమాన్, సి బ్యాచ్ ఇంచార్జ్ అశోక్, ఇంచార్జ్ మహాలక్ష్మి, శివగంగ, ఇంటో్స ఇన్చార్జి శ్రావణి, ఏవో రాము, పీఈటి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీరామ కోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష



**నవ తెలంగాణ- దుబ్బాక**

భద్రాచల రామయ్య కు తమ సొంత చేతివేళ్లతో ఒలిచిన గోటి తలంబ్రాలను సీతారాముల కల్యాణానికి వినియోగించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని శ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు.మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన కోటి తలంబ్రాల దీక్ష లో సుమారు వందకు పైగా భక్తులు పాల్గొని తమ వేలిగోళ్ళతో వడ్లను ఒలిచి తలంబ్రాలుగా తయారు చేసి రామకోటి రామరాజుకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రామకోటి రామరాజు షాలువాత ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనరసింహచార్యులు,చింత నాగేందర్, ఆలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**నవ తెలంగాణ -కొమురవెల్లి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన వీరుడని కొమురవెల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ 400 ఏళ్ళ దాటినా సర్దార్ సర్వాయి పాపన్న పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని కొని యాడారు. పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్థులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు విష్ణుమూర్తి గౌడ్, ఉపాధ్యక్షుడు చిన్న పరుశురాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కార్యదర్శి బత్తిని చిన్న నరసింహులు గౌడ్, సలహాదారుడు దొమ్మాట రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు కరుణాకర్ గౌడ్,నరేష్ గౌడ్, నర్సింలు గౌడ్, శేఖర్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, ఆంజనేయులు గౌడ్ బొంగోని నరసింహులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్ కుమార్ గౌడ్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు





- వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు

**తీసుకోవాలంటున్న వైద్యశాఖ**

**నవతెలంగాణ-సిద్దిపేట**

వేసవికాలం వచ్చిందంటే ఎండ తీవ్రతను తట్టుకోవాలంటే ఎవరికైనా ఇబ్బంది. రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతూనే ఉంది. మంగళవారం 39 డిగ్రీల ఉష్ణోగ్రత సిద్దిపేటలో నమోదయింది. ఎండ తీవ్రత మూలంగా ప్రజలు వడదెబ్బకు గురవుతూ ఉంటారు. వడదె బ్బ నుండి రక్షించుకోవడానికి జిల్లా వైద్యశాఖ అధికారులు అవగాహన చర్యలను చేపట్టారు. ఈమధ్యనే జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది వడదెబ్బ కు తీసుకోవాల్సిన చర్యలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించారు.

**వడదెబ్బ ఎలా వస్తుంది..**

తీవ్రమైన ఎండ, వడ గాల్పులు వీస్తున్న సమయంలో ప్రయాణం చేసినప్పుడు.. అలాగే ఎండలో పనిచేసినా వడదెబ్బ తగులుతుంది.

**వడదెబ్బ లక్షణాలు...**

తీవ్రమైన తలనొప్పి, నాలిక ఎండిపోవడం, నాడీ వేగంగా కొట్టుకోవడం, అధిక దాహం, శరీరంలో నీరు కోల్పోవడం, వాం తులు, విరోచనాలు, పాక్షికంగా లే దా పూర్తిగాఅపస్మారక స్థితిలో వెళ్లడం.

**ప్రథమ చికిత్స..**

వడదెబ్బకు గురైన వ్యక్తిని నీడ ప్రదేశానికి చేర్చాలి. శరీరాన్ని చల్లటి నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తూడవా లి. వడదెబ్బకు గురి అయిన వ్యక్తికి మజ్జిగ, నిమ్మరసం, కొబ ్బరి నీళ్లు, లేదా ఓఆర్ఎస్ ద్రావం లేదా ఉప్పు, పంచదార తో కలిపిన నీటిని తాగించాలి. ప్రథమ చికిత్స చేసిన వెంట నే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్ర దా నికి (పల్లె, బస్తి దవాఖాన, లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ని కి తీసుకువెళ్లి వైద్యుల సలహాల ప్రకారం మందులు వాడాలి.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయట తిరగకుండా ఉండడము, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు బయటకు వెళ్లినప్పుడు తలకు టోపీ, గొడుగు, రుమాల్ సహాయం తీసుకోవాలి. తప్పనిసరి పరిస్థితిలో ప్రయాణం చేసినప్పుడు మజ్జిగ ,నిమ్మరసం, ఓఆర్ఎస్ వెంట తీసుకువెళ్లాలి. ముఖ్యంగా పిల్లలు ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు వెళ్లడం గాని, ఆడుకోవడం గానీ చేయకుండా ఉండాలి, పిల్లలు నీడ ప్రదేశంలో ఆడుకోవడం మంచిది. ఆరు నెలలోపు శిశువులకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగిం చాలి. సాధ్యమైనంత వరకు కాటన్ దుస్తులు ధరించడం మంచిది. నీరు మరియు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఇంటిలోనికి వడగాల్పులు, ఎండ తీవ్రత రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ఆరోగ్య సిబ్బందికి తగు సలహాలు ఇచ్చాం..**

వడదెబ్బ నివారణ కోసం క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చాము. ఈ వేసవి కాలంలో ప్రజలకు అందుబాట ులో ఉండాలని ఆరోగ్య సిబ్బందికి ఆదే శాలు జారీ చేశాము. క్షేత్రస్థాయిలో వడదెబ్బ గురి అయిన వ్యక్తినీ ఏమాత్రం ఆలస్యం చేయకుండా చికిత్స అంది ంచాలని, కావలసిన మందులన్నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, పల్లె దవాకాల్లో, బస్తీ దవాకాలో అందుబాటులో ఉంచాము. ప్రజలందరికీ వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించాలని ఆదేశించాం. ప్రజలకు ఏదైనా అవసరం ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 6303696647ను సంప్రదించవచ్చు.

**- డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి**

# నచ్చితే జోడి.. లేకుంటే ఈ.డి

- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శలు

**నవతెలంగాణ-గజ్వేల్**



నచ్చితే జోడి.. నచ్చకపోతే ఈడిని ప్రయోగించి బీజేపీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి విజయం కోసం సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఈడి శాఖను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. బీజేపీ ఉచ్చులో యువకులు పడవద్దని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం మాజీ సీఎం కేసీఆర్ అడ్డాగా ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ కేవలం దేవతల పేరు మీద రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ఓ పక్క దేవుళ్ళు, మరో పక్క ఈడీలు ఏర్పాటు చేసుకొని ప్రజల్లో భయాందోళన కలిగిస్తున్నారని విమర్శించారు. మెదక్ పార్లమెంటు పరిధిలో అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా మీద వెంకటరామిరెడ్డికి పట్టు ఉందన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు గజ్వేల్ అభివద్ధి అంటే అక్కసుగా ఉంటుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడుసార్లు వరుసగా భారీ మెజారిటీతో గెలిపించిన గజ్వేల్ ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామన్నారు. విద్యుత్ కోతల మూలంగా పంటలు ఎండిపోతు

## ఇదేంటి మోడీ..

న్నాయని కేసీఆర్ రంగంలోకి దిగడంతో కాంగ్రెస్‌లో చలనం పుట్టుకొచ్చిందన్నారు. మూడు నాలుగు పార్టీలు మారిన అభ్యర్థి కాంగ్రెస్ పార్టీకి అవసరమా అని ప్రశ్నించారు. అనంతరం మెదక్ పార్లమెంటు అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంటు పరిధిలో ప్రజలకు ఏ కష్టాలు వచ్చిన తాను అందుబాటులో ఉంటానన్నారు. ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు నాయకులు వివిధ మండలాల్లో సమన్వయంగా లేరని చెప్పుకొచ్చారు. విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు జోక్యం చేసుకొని సరిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, సిద్దిపేట జిల్లా పరిషత్ రోజా శర్మ, ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జడ్పిటిసిలు మల్లేశం, సత్యనారాయణ, జయమ్మ అర్జున్ గౌడ్, సుధాకర్ రెడ్డి,నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, దేవీ రవీందర్, కొట్టాల యాదగిరి, నాగరాజు, దుర్గయ్య, బెండ మధు, రమేష్ గౌడ్, నవాజ్ మీరా, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కూలీలకు మజ్జిగ వితరణ



**నవతెలంగాణ-సిద్దిపేట**

సిద్దిపేట వాసవి క్లబ్ వనిత వారి అధ్వర్యంలో క్లబ్బు అధ్యక్షురాలు మర్యాల వాణి కూతురు హర్షిత పుట్టినరోజు సందర్భంగా గాంధీచౌక్ వద్ద భవన నిర్మాణ కార్మికులకు మజ్జిగ పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షురాలు వాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ శ్రీ రామరాజు రావి చెట్టు హనుమాన్ గోశాలలో గోవులకు ఆహారంగా కూరగాయలు, ఆకుకూరలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మర్యాల వాణి, ప్రధాన కార్యదర్శి కొండూరి మాధవి, జిల్లా రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సెంట్రల్ డ్రగ్స్ స్టోర్‌ని డీఎంఅండ్ హెచ్‌ఓ తనిఖీలు



**నవతెలంగాణ-సిద్దిపేట**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ జిల్లా సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో వివిధ రకాల ఔషధాల గురించి, మందుల నిల్వల గురించి ఇంచార్జ్ డ్రగ్ స్టోర్ వెంకటేశ్వర్లుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టాక్ ఎంట్రీ రిజిస్టర్ ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపే మందుల పంపిణీ రిజిస్టర్ నీ పరిశీలించారు. ఔషధాల నిల్వ ఉన్న గదీని పరిశీలించారు. అనంతరం డ్రగ్ స్టోర్ లోని ఫార్మసిస్టులకు డ్రగ్ స్టోర్ కు సంబంధించి ఆదేశాలు ఇచ్చారు . ఓఆర్ఎస్ ప్యాకెట్లను,ఫ్లూయిడ్స్, మందులు, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే మందులను అందుబాటులో ఉండే విధంగా భద్రపరచుకోవాలని , మందుల నిల్వలను, ఎప్పటికప్పుడు స్టాక్ ఎంట్రీ రిజిస్టర్ లో ఎంట్రీ చేసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేసిన మందుల సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లో ఎంట్రీస్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. డ్రగ్ స్టోర్ లో కాలం చెల్లిన మందులను లేకుండా చూసుకోవాలని, రాబోయే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ శ్రీనివాస్, డ్రగ్ స్టోర్ ఇంచార్జ్ వెంకటేశం, మసూద్ అలీ, ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

# బతికుండగానే చంపేశారు..

- చనిపోయిందంటూ రేషన్‌కార్డు నుంచి ఓ మహిళ పేరు తొలగింపు
- బియ్యం కోసం వెళ్లగా విషయం వెలుగులోకి..

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**



బతికుండగానే చనిపోయిందంటూ ఓ మహిళ పేరును రేషన్ కార్డు నుంచి తొలగించారు. రేషన్ బియ్యం కోసం వెళ్లిన మహిళ.. ఆ విషయం తెలిసి షాక్ గురైంది. ఈ ఘటన నిజాంపేట మండలంలోని ర్యాలమడుగులో జరిగింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం.. ర్యాలమడుగు గ్రామానికి చెందిన కమ్మరి సుశీల ఈనెల బియ్యం కోసం రేషన్ దుకాణానికి వెళ్లింది. అయితే కార్డులో ఆమె పేరును తొలగించారని రేషన్ డీలర్ తెలుపగా షాక్‌కు గురైంది. వెంటనే నిజాంపేట తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా.. కార్డులో పేరు చూపించడం లేదని సదరు అధికారులు తెలి పారు. అయితే బతికుండగానే చినపోయినట్టు తన పేరును ఎలా తొలగిస్తారని అధికారులను ఆమె నిలదీయగా.. సరైన సమాధానం చెప్పలేదు. దాంతో ఆర్డీఓ, కలెక్టర్, సివిల్ సప్లయి అధికారులకు ఫిర్యాదు చేసింది.బతికుండగానే చనిపోయినట్టు నిర్లక్ష్యంగా వ్యహరించి.. తన పేరును తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది.

## గంజాయి సాగుపై ఎక్సైజ్ అధికారుల దాడులు

- రూ.8.20 లక్షల విలువచేసే 82 మొక్కల ధ్వంసం
- కిలో ఎండు గంజాయి(రూ.25 వేలు) స్వాధీనం

**నవతెలంగాణ-ఝరాసంగం**



సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం పరిధిలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ శివారులో జహీరాబాద్ ఎక్సైజ్ అధికారులు నమ్మదగిన సమాచారంతో మంగళవారం దాడులు నిర్వహించారు. హుస్సేన్ బాబా అనే రైతు సర్వేనెంబర్ 24లో జొన్న పంటలో అంతర పంటగా నిషేధిత గంజాయి సాగు చేస్తుండడంతో.. 82 మొక్కలను ధ్వంసం చేశారు. వాటి విలువ రూ. 8.20 లక్షలు ఉంటుందన్నారు. అదే విధంగా 1 కిలో ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ. 25 వేలు ఉంటుందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ దాడుల్లో (అల్లుడు) యదుల్‌ను అదుపులోకి తీసకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు వివరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ టి. శ్రీనివాస్ రెడ్డి, ఎస్సైలు రమేష్, మురళి, సిబ్బంది సురేష్ గణేష్ తదితరులున్నారు.

## బీఆర్‌ఎస్ సభకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సెగ

**నవతెలంగాణ-గజ్వేల్**



బీ.ఆర్.ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశానికి మంగళవారం గజ్వేల్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సెగ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులను లబ్ధిదారులు అడ్డుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తొమ్మిదేండ్లు కూడా ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటి అని వారు ప్రశ్నించారు.మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గ సమావేశాన్ని మంగళవారం పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గజ్వేల్ పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు సమావేశాన్ని కాలి నడకన చేరుకొని మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి అడ్డుకునే ప్రయత్నం చేశారు. డబుల్ బెడ్ రూంలో ఇప్పటివరకు తమకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రా పద్ధతిలో వచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఇల్లు కేటాయించాలని వారు ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులను గుర్తించినప్పటికీ ఇప్పటికీ ఇల్లు ఇవ్వడం లేదని వారు మండిపడ్డారు. లబ్ధిదారులు మాట్లాడుతున్న సమయంలోనే మాజీ మంత్రి హరీష్ రావు, మెదక్ పార్లమెంటు సభ్యులు ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అక్కడి నుండి వెళ్లిపోయారు. దీంతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు సమావేశం ముగిసే వరకు అక్కడే ఉండి మరోసారి హరీష్ రావు దృష్టికి తీసుకుపోయారు.అధికారంలో తాము లేవని ఉన్న పార్టీ వారిని అడిగే ప్రయత్నం చేయండి. అవసరమైతే ఉన్నంత అధికారులతో తాను కూడా మాట్లాడుతానని భరోసా ఇచ్చి అక్కడి నుండి వెళ్లిపోయారు. గత పదేండ్లుగా డబుల్ బె డ్ రూమ్లో ఇండ్లకోసం అధికారులు ప్రజాప్రతినిధులు చు ట ్టా తిప్పుకుంటూ ఓట్లు వేయించుకుంటున్నారని మండిపడ్డారు.

# అవిశ్వాసానికి డుమ్మా కొట్టిన సభ్యులు

- వీగిన అవిశ్వాసం

**నవతెలంగాణ-జిన్నారం**





జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్‌పై నిర్వహించిన సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు సంగారెడ్డి ఆర్‌డిఓ వసంతకుమారి తహసీల్దార్ బిక్షపతి, ఎంపీడీవో అరుణ రెడ్డిల బృందం జిన్నారం ఎంపీపీ పై అవిశ్వాస సమావేశానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభిం చారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఎంపీపీ అవిశ్వాస సమావేశ నిర్వాణకు సంబంధించి వేచి చూశారు. అంతకుముందు సమావేశ మందిరంలో సభ్యులకు సంబంధించి సీటింగ్ సంబంధించిన ప్రక్రియను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అయితే సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు ఎవరూ హాజరు కాకపో వడంతో అవిశ్వాస ప్రక్రియ ముగిసినట్టు ఆర్డీఓ ప్రకటిం చారు. అంతకుముందు జిన్నారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ కు మార్, ఎస్సై విజయ రావు పోలీసు సిబ్బంది ఎంపీపీ కార్యాలయ ప్రాంగణం ముందు అవిశ్వాస సమావేశ నేపథ్యంలో భారీ బందోబస్తు చేపట్టారు. కాగా అవిశ్వాసం వీగిపోవడంతో ఎంపీపీ రవీందర్‌గౌడ్ బృందం సంబరాలు చేసుకుంది.

## ఫైనాన్స్ చెల్లించలేక సొంత కారుకే నిప్పు..

- మంటలు ఎగిసిపడి బాధితుడినీ అంటుకున్న వైనం..
- మంటలార్పి ఆసుపత్రికి తరలించిన స్థానికులు

**నవతెలంగాణ-మిరుదొడ్డి**



ఫైనాన్స్ చెల్లించాలని నిర్వాహకులు అడగడంతో సహనం కోల్పోయిన ఓ వ్యక్తి తన సొంతకారునే ధ్వంసం చేసి.. పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఒక్కసారిగా మంటలు ఎగిసి పడి ఆయన్ను కూడా అంటుకున్నాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మిరుదొడ్డి గ్రామానికి చెందిన సోహెల్ ఓ ఫైనాన్స్ ద్వారా కారును తీసుకున్నాడు. అయితే ఫైనాన్స్ చెల్లించాలని నిర్వాహకులు పదేపదే అడగడంతో.. సహనం కోల్పోయిన సోహెల్ కారు అద్దాలను ధ్వంసం చేసి.. పెట్రోల్ పోసి కారుకు నిప్పు అంటించాడు. మంటలు ఒక్కసారిగా చెలరేగి సోహెల్‌కు కూడా అంటుకున్నాయి. గమనించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పి.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



## కాశిరెడ్డిపల్లిలో గ్రామదేవతలకు బోనాలు

**నవతెలంగాణ-మర్కుక్**



మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామంలో మల్లన్న స్వామి దేవాలయ ఉత్సవాల ముగింపులో భాగంగా మంగళవారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో కొండపోచమ్మ,ఎల్లమ్మ అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా ఒగ్గు కళాకారుల డోలు వైద్యాలు శివసత్తుల శిగాలతో అమ్మవార్లకు పెద్ద సంఖ్యలో బోనాలు తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మాట్లాడుతూ కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు అబ్బయ్య, కొమురయ్య, మల్లేశం, ఎల్లయ్య, కనక సేన, మహిళలు తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
బుధవారం | 03 ఏప్రిల్ 2024 | www.navatelangana.com



## గురుకుల లా విద్యార్థికి ఓరల్ ప్రజెంటేషన్ అవార్డు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల లా కాలేజీ విద్యార్థి అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను కనబరిచి, అత్యుత్తమ అవార్డు అందుకున్నాడు. ఇంటర్నేషనల్ సైంటిఫిక్ రిసెర్చ్ అసోసియేషన్, పలు విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా బ్యాంకాక్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి గురుకుల న్యాయ విద్య కాలేజీలో నాల్గో ఏడాది చదువుతున్న విద్యార్థి మిట్టకడప తిరుపతి పాల్గొన్నారు. 'దా క్రిటికల్ స్టడీ- ద లా కమిషన్ అండ్ ఇట్స్ లీగల్ రిఫార్మ్స్ ఇన్ ఇండియా' అనే పేపరన్ను ప్రజెంట్ చేశారు. ఇందుకు, తిరుపతి బెస్ట్ ఓరల్ ప్రజెంటేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమంలో విద్యార్థికి ఆ అవార్డు అందజేసి అభి నందించారు. విద్యార్థికి అవార్డు దక్కడంపై గురుకుల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి.. శుభాకాంక్షలు తెలిపారు.

## 'వాసవి మా ఇల్లు' ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సరఫరా ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

వాసవి మా ఇల్లు సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచితం మంచినీటి సరఫరాను శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి మంగళవారం ప్రారంభించారు. సిద్ధాంతి మాట్లాడుతూ.. వేసవిలో నేటి దానం చేయడం అభినందనీయమని చెప్పారు. వ్యవస్థాపక అధ్యక్షులతో పాజి అనంత కృష్ణ మాట్లాడుతూ.. 100 రోజులపాటు సంగారెడ్డి పట్టణంలోని 38 వార్డుల్లో ఉచితంగా మంచినీటి సరఫరాను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పాంపాటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, సభ్యులు నామ శ్రీనివాస్, చందా శ్రీధర్, విట్టల్ దాస్, ఆమేటి మహేందర్, భైరవ ప్రసాద్, గుండ్లపల్లి నరేష్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.



## గణితంపై పట్టు.. విజయానికి తొలిమెట్టు

నవతెలంగాణ-పటాన్‌చెరు

వ్యక్తుల విశ్లేషణాత్మక సామర్థ్యాలను రూపొందించడంలో, పోటీ పరీక్షలను వారిని సిద్ధం చేయడంలో గణితశాస్త్రం క్రియాశీలక భూమిక పోషిస్తోందని.. గణితంపై పట్టు విజయానికి తొలి మెట్టుగా గీతం విద్యార్థులు అభివర్ణించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విద్యార్థులు మంగళవారం రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం, సైన్స్ ప్రాముఖ్యతను వివరించడానికి ఉద్దేశించిన ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు గీతం విద్యార్థులు పాల్గొని, గణితం, సైన్స్ పై ప్రేమను పెంపొందించడంతో పాటు చొరవను కొనసాగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమ సమన్వయకర్త, గణిత శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పాశం నరసింహస్వామి మాట్లాడుతూ, వివిధ రంగాలలో విజయానికి అవసరమైన విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించడంలో గణిత శాస్త్రం పాత్రను నొక్కి చెప్పారు. తమ ఈ ప్రయత్నానికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం అవసరమని డాక్టర్ స్వామి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రుద్రారం ఉన్నత పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రణవి, షాజియా, చందన, కార్తీక్ నేతృత్వంలో సుమారు ఇరవై మంది గీతం విద్యార్థులు ఈ కార్యక్రమం సఫలం కావడానికి కృషి చేశారు.

# పోలింగ్ విధులు, బాధ్యతలపై శిక్షణ



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. తార ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలన్నారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్‌బుక్‌లోని ప్రతీ అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్‌బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలన్నారు. ఫారములు, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఈవీఎం యంత్రాల్లో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షుట్స్ పై అవగాహన పొందాలన్నారు. ఓటింగు గోప్యత నిబంధనలపై అవ గాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శిం చాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్‌లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్‌లైన్, సి-విజిల్ యాప్‌లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులను ఆదేశించారు. అనంతరం అంబద్కర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్ ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సంగారెడ్డి వసంత కుమారి, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, తహశీల్దార్లు, అధికారులు తదితరులున్నారు.



## అసెంబ్లీ ఎన్నికలకు అధికారుల సన్నద్ధం

నవతెలంగాణ-జోగిపేట

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అధికారులు సన్నద్ధమైనట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో పాండు తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసిడింగ్ అఫీసర్, అసిస్టెంట్ ప్రిసిడింగ్ అఫీసర్లకు మంగళవారం స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండ్రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో 734 మంది ప్రభుత్వ ఉద్యోగులు శిక్షణ పొందినట్టు చెప్పారు. అనుభవజ్ఞులైన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్లు, సెక్టర్ అధికారులచే ఎన్నికలకు సంబంధించిన అంశాలపై, ఈవీఎంలపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు వివరించారు. ఎన్నికల నిబంధన ప్రకారం అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నామన్నారు. ఎన్నికల విధులకు అధికారులందరూ విధిగా హాజరుకావాలని సూచించారు. ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అనుసూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భాస్కర్, ఎన్నికల శిక్షకులు, అధికారులు పాల్గొన్నారు.



## సామాన్య ప్రజల, జన జీవనాకి ఇబ్బందులు కలిగించొద్దు

నవతెలంగాణ-సంగారెడ్డి

సామాన్య ప్రజల, జన జీవనాకి ఇబ్బందులు కలిగించొద్దని సంగారెడ్డి పట్టణంలో ఫూట్‌పాత్‌పై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు పట్టణ ఇన్‌స్పెక్టర్ యన్.భాస్కర్ సూచించారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాలతో చిరువ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరు వైపులా, ఫూట్ పాత పై పువ్వుల, పండ్ల షాప్‌లను ఏర్పాటు చేసుకొని సామాన్య ప్రజానీకానికి, వాహనదారులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారని.. తద్వారా రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. యజమానులు తమ షాప్‌లను వెనుకకు జరుపుకోవాలని, తమ షాప్ కు వచ్చిన వాహనదారులు రోడ్లపై వాహనాలు పెట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత షాప్ యజమానులదేనని అన్నారు. కొందరు షాప్ యజమానులు సాయంత్రానికి ఇంటికి వెళ్ళే సమయంలో ఆ షాప్ వ్యర్థాలను అక్కడే రోడ్లపై వదిలి వెళుతున్నారని, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై దుకానాలు ఏర్పాటు చేసిన, వ్యాపారులపై టౌన్ న్యూసెన్స్ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జీర్గితాండాను సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని జీర్గితాండాను అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. తాండాలో మిషన్ భగీరథ నీటివసతి ఎలా ఉందని తాండా వాసులను అడుగ్గా.. తమ తాండాకు నీళ్ల సరిగా రావడం లేదని, విద్యుత్ సౌకర్యం సరిగా లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దాంతో మిషన్ భగీరథ డిఈ, ఏఈలను నీటి సరఫరాలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. లేని యెడల కఠిన చర్యలు ఉంటాయన్నారు. తాండాలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డీఈని ఫోన్లో ఆదేశించారు. అలాగే మన ఊరు- మనబడి పథకంలో నిర్మించిన పాఠశాల గదులను, ఫర్నిచర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పిఓ సంజీవరావ్, మిషన్ భగీరథ డీఈ, ఎమ్ పీడీఓ సత్యయ్య ఎంపీఓ వినోద్, ఏపిఓ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి, తాండావాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం గేట్లు తెరవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అభివృద్ధి, సంక్షేమం గేట్లు తెరవాలని బీఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, ప్రతీ క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దివాలా కోరు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదంటూ మండిపడ్డారు. ప్రకృతి విపత్తు కానే కాదు కాంగ్రెస్ పాలన తీసుకొచ్చిన విపత్తు అని ఆరోపించారు. ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని, రైతులకు రూ.500 వందల బోనస్ ఇవ్వాలన్నారు. బోనస్‌తో పాటు మిగిలిన పంటలు కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్ అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరవడం కాదు.. అభివృద్ధి, సంక్షేమం గేట్లు తెరవాలన్నారు. రైతు సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఈనెల 6న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, కాసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, విజేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెరమళ్ళ నర్సింలు, కొండల్‌రెడ్డి, ప్రభాకర్, మోహన్‌రెడ్డి, విఠల్, పుల్లారెడ్డి, నర్సింగ్‌రావు, అజీమ్, పరుశురాం, గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నామని న్యాల్‌కల్ ఉపతహసీల్దార్ రాజిరెడ్డి తెలిపారు. గత ఎన్నికల్లో కేసులు ఉన్న పాత నేరస్తులు 10 మందిని ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్టు చెప్పారు. కాగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సత్ప్రవర్తనతో మెలగాలన్నారు.

## పాఠశాలల్లోని సమస్యల గుర్తింపు పై సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నేడు ఎంపీడీవో కార్యాలయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, మహిళా సంఘాల అధ్యక్షురాళ్లతో, అధికారులతో పాఠశాలల సమస్యలు, సౌకర్యాల గుర్తింపుపై అవగాహన సమావేశం ఉంటుందని ఇంచార్జ్ ఎంపీడీవో సురేష్ , మండల ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ఉంటుందన్నారు. అలాగే గ్రామాల్లో వేసవికాలంలో తాగునీటి సమస్యల నివారణ కోసం గ్రామ పంచాయతీ సెక్రెటరీలతో మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం ఉటుందని ఇంచార్జ్ ఎంపీడీవో సురేష్ తెలిపారు.

## టీచర్ వెంకట రమణాచార్యులు అందరికీ ఆదర్శం

**ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి.. ఘనంగా వెంకటరమణాచార్యుల పదవి విరమణ కార్యక్రమం**



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు పండిత్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకట రమణాచార్యులు అందరికీ ఆదర్శప్రాయుడని టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం వెంకట రమణచార్యుల పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి హాజర యార్యరు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మరియు విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ.. వెంకటరమణ చార్యులు ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా వారి భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారన్నారు. విద్యార్థుల అభివృద్ధితో పాటు సంఘంలో ఎన్నో సేవా కార్యక్రమాలను మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. నేటి ఉపాధ్యాయులకు ఆయన ఎంతో ఆదర్శప్రాయుడన్నారు. ఆయనతో పాటు ఆయన సతీమణి పద్మశ్రీ ఇద్దరూ కూడా తెలుగు పండిత్ ఉపాధ్యాయులుగా సేవలు అందించడమే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా రచయితల సంఘంలో చురుకుగా పాల్గొంటూ రచనా ప్రావీణ్యాలను ప్రపంచానికి తెలియజేస్తున్నారు. క్రమశిక్షణతో ఎవరిని నొప్పించకుండా 36 ఏండ్లుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చిన మహా వ్యక్తి వెంకట రమణ చార్యులు అని అందరూ అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు, స్నేహితులు, కుటుంబీకులు వెంకట రమచార్యుల దంపతులను ఘనంగా సన్మానించి ఆయన అభినందన అభిప్రాయ జ్ఞాపిక పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జెమినీ కువారి, ప్రధానోపాధ్యాయులు రాథోడ్, విద్యారంగ ప్రముఖులు వసునందన్, ఆచార్య ఫణీంద్ర, నాగభూషణం, మోహన్‌రెడ్డి, అంజయ్యగౌడ్,వెంకటేశం,పూర్ణకృష్ణ, విట్టల్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళ్లు





నవతెలంగాణ-సంగారెడ్డి

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిలో కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు జంగన్న గౌడ్ ఆధ్వర్యంలో బాలబంధు ఆశ్రమంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న సామాన్య కల్లుగీత కార్మికు కుటుంబంలో జన్మించి.. ఆనాటి మొగల్ సైన్యాల ఆగడాలు, అన్యాయాలు, దుర్మార్గాలను సహించలేక 12 మందితో సైన్యాన్ని ప్రారంభించాడన్నారు. ఆ సైన్యమే 12000 పెరిగిందన్నారు. పేద ప్రజలకు అండగా నిలిచిన పోరాట యోధుడు, భూస్వామ్య, పెత్తందారులు గుండెల్లో నిద్రించిన గెరిల్లా యోధుడు అని కొనియాడారు. గోల్కొండ కోటను ఏలిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. మొగల్ సైన్యాల చేతిలో చావడం ఇష్టం లేక.. తన చేతిలో ఉన్న భర్శిని పైకి విసిరి తన ఛాతిని చాచి వీర మరణం పొందిన విప్లవ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఆ మహనీయుని బాటలో నడుస్తూ, అయనని స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, , మాజీ జెడ్పిటిసి మల్ల గౌడ్, డాక్టర్ సంతోష్ గౌడ్, గౌడ పెద్దలు పూసల లింగాగౌడ్, నాగేందర్‌గౌడ్, సంగారెడ్డి మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్‌గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహిద్దాం

నవతెలంగాణ-కంగ్టి

ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా జరుపు కోవాలని.. అంబేద్కర్, పూలే, జగ్జీవన్ రామ్ జయంతులను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించుకుందామని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దాస్ అన్నారు. మండల కేంద్రమైన కంగ్టిలో మంగళవారం కేవీపీఎస్ మండల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి దాస్ హాజరై మాట్లాడుతూ.. రాజ్యాంగంపై మనువాదులు పెద్ద ఎత్తున దాడిచేస్తున్నారన్నారు. రిజర్వేషన్‌లను రద్దుచేసి దళితులకు, గిరిజనులకు బీసీలకు, మహిళలకు నష్టం కలిగే విధంగా బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో కుట్రలు చేస్తున్నదన్నారు. ప్రభు త్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ.. రిజర్వేషన్ రద్దుకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలను యువత తిప్పికొట్టాలన్నారు. దళితులు గిరిజనులు బలహీనవర్గాల మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా ప్రధానమంత్రి మోడీ, మంత్రులు పట్టించుకునే స్థితిలో లేరన్నారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శిమన్, దేవిదాస్, రాజు, షికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిలో 'సమ్మర్ అలవెన్స్' ఇవ్వాలి

- కూలీలకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



నవతెలంగాణ-సదాశివపేట

ఉపాధి హామీలో పనులు చేస్తున్న కూలీలకు వెంటనే 'సమ్మర్ అలవెన్స్' ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆ సంఘం సదాశివపేట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు మాట్లాడుతూ.. ఉపాధిలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కూలీలు గద్దె దించాలని పిలుపునిచ్చారు. కూలీలకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం చేతిలోకి తీసుకొని పనుల్లో అనేక మార్పులను చేస్తున్నదన్నారు. జియో ట్యాగింగ్ పేరుతో వర్క్ ఐడి దగ్గర ఫోటోలు దింపే సిస్టం వల్ల కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కూడా నిధుల్ని తగ్గిస్తూ, పెట్టిన బడ్జెట్లో గతేడాది చేసిన పనులకే సరిపోయే విధంగా ఉన్నాయని, రూ.2 లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయిస్తే తప్పా.. ఉపాధి పనులు దొరికే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పదేండ్ల కాలంలో పనిముట్లు, టెంట్లు, మంచినీరు, మెడికల్ కిట్ల లాంటి సౌకర్యాల్ని కట్ చేసిందన్నారు. 9 వారాలుగా కూలీలు పనిచేస్తే 15 రోజుల లోపల ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రోజుకు రూ.800 కూలీ, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి బకాయిలు వెంటనే ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, మల్లేశం, యేసయ్య రాజు, అమృతమ్మ రాములు, ఏసమ్మ, సమి, గోపాల్, స్వప్న, సంగీత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



## రెండోసారి బీజేపీ మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్‌గా కృష్ణారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రెండోసారి బొల్లారం మున్సిపల్ బీజేపీ టౌన్ ప్రెసిడెంట్‌గా కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నియమితులయ్యారు. బొల్లారానికి చెందిన బీజేపి సీనియర్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి నీతి, నిజాయితీ గా పేదలకు సహాయం అందిస్తూ మాస్ లీడర్‌గా తన సేవలు అందిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఆయన సేవల్ని గుర్తించి రెండోసారి బొల్లారం టౌన్ ప్రెసిడెంట్‌గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాయకులందరని కలుపుకుని పోయి మెదక్ పార్లమెంటు స్థానాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. తనకు పార్టీ టౌన్ ప్రెసిడెంట్‌గా అవకాశం ఇచ్చిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.



## బండ ప్రకాష్‌ను కలిసిన ముదిరాజులు



నవతెలంగాణ-నిజాంపేట

ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజులు మంగళవారం ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి పంచమ వార్షిక మహెూత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. అందుకు శాసనమండలి వైస్ చైర్మన్ స్పందిస్తూ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవానికి తప్పకుండా వస్తానని మాట ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా వెంకట్, చానమైన వెంకటయ్య, గాండ్ల రాజేష్, కాస నరసింహులు, జనగామ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మకు బోనాలు




నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం కేంద్రంలో నేషనల్ హైవే ప్రక్కన రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడో వార్షికోత్సవ సందర్భంగా అంగరంగ వైభవంగా బోనాలు నిర్వహించారు. అంతకుముందు అమ్మవారికి కల్యాణోత్సవం ఒడిబియ్యాలు పట్టు వస్త్రాలు మహిళలు భారీ ఎత్తున సమర్పించారు. అనంతరం హెూమం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు సిద్ధ రాములు గౌడ్ లక్ష్మణ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రామా గౌడ్ గౌడ కులస్తుల గౌడ కులస్తులు మహిళ పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

- జిల్లా విద్యాధికారి రాధా కిషన్



నవతెలంగాణ-కౌడిపల్లి

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ప్రతి ఉపాధ్యాయుడు గుర్తుంచుకోవాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పేర్కొన్నారు. మంగళవారం కౌడిపల్లి మండలం సదాశివపల్లి ప్రధానోపాధ్యాయుడు దేశాయిపేట మెట్టు రామ శర్మ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఈఓ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో పిల్లలకు సేవ చేసిన జ్ఞాపకాలు చిరకాలం మరచిపోలేమని గుర్తు చేశారు. తరాలు మారినా గురువుని మరువమని తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో చేసే పని చిత్తశుద్ధితో పనిచేస్తే విజయం తనదే అన్నారు. అందరితో కలిసిమెలిసి ఉంటూ ఆప్యాయతగా మాట్లాడి విద్యార్థులకు క్రమశిక్షణ విద్యాబుద్ధులు నేర్పిస్తే జీవితకాలం విద్యార్థులు, గ్రామస్తులు గుర్తుంచుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయునికి పదవి విరమణ వరంలాంటిదని గుర్తుంచుకోవాలన్నారు. మండల విద్యాధికారి బుచ్చానాయక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మెదక్ డైట్ ప్రిన్సిపాల్ రమేష్, ఆయా మండలాల కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొని మెట్టు రాములు శర్మ న్యూ సాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు.


## ఘనంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా మంగళవారం ఘనంగా పోచమ్మ బోనాలను తీశారు. 1వ తేది నుంచి 5వ తారీఖు వరకు పెద్దమ్మ కళ్యాణ మహెూత్సవ జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు దయాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులందరూ ప్రతి ఇంటి నుంచి బోనాలను తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాస రాజేశం, అక్కల పోచయ్య, అక్కల రాజు, అక్కల సత్యం, ఉక్కుడు నర్సింలు, కాస నర్సింలు, తులిసమ్మ నర్సింలు, గండ్లా బాలయ్య, శెన్మెన వెంకటి, ఆంజనేయులు, గ్రామ తాజామాజీ సర్పంచ్ అనిల్ కుమార్, అక్కల దుబ్బరాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు


## బీజేపీ నాయకులను కలిసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్‌ను, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి , జడ్పిటిసి పంజా విజయ్ కుమార్ మంగళవారం బీజేపీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల గురించి చర్చించామన్నారు. మెదక్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.


## జోర్దార్‌గా కుస్తీ పోటీలు



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల కేంద్రం లోని మార్కెట్ ఆవరణలో దుర్గమ్మ పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. తెలం గాణ రాష్ట్రంతో పాటు మహా రాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుంచి తరలివచ్చిన మల్లయోధులు పాల్గొన్నారు. కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని వెండి కడియం వరకు కుస్తీ పోటీలు హెూరా హెూరీగా కొనసాగాయి.ఈ పోటీలలో మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా ఉద్గిర్‌కు చెందిన అభిజిత్ విజేతగా నిలిచాడు. విజేతకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి 8 తులాల వెండి కడియాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ మాజీ సర్పంచ్ పాపయ్య బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప ,మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్ధయ్య,నాయకులు నాయికోటి భాస్కర్ బొబ్బిలి సుధాకర్, దొడ్లే సంతు సాగర్ కిషోర్ అనిల్ సాయిబాబా సంతోష్ పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ నివాళులు



నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి జిల్లా అధికారుల సమావేశం మందిరంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ జిల్లా సంక్షేమ అధికారి,ఉద్యోగులు హాజరై నివాళులు అర్పించారు

## ప్రలోభాలపై చర్యలకు 'సీ విజిల్'



నవతెలంగాణ-బెజ్జంకి

ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా అయా రాజకీయ పార్టీల శ్రేణులు వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలకు సీ విజిల్‌యాప్ ద్వారా పిర్యాదు చేయాలని సీఐ శ్రీనివాస్ ప్రజలకు సూచించారు.లోకసభ ఎన్నికల వాతావరణం దృష్ట్యా సీపీ అదేశానుసారం సీఐ శ్రీనివాస్ ఎస్ఐ క్రిష్టారెడ్డితో కలిసి మండలంలోని క్లిష్టమైన ఎన్నికల నిర్వహణ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై సీఐ అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్య పరిపాలనకు ఓటు హక్కు ప్రాధాన్యమైనదని..ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం అమలు చేస్తున్న ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ శాంతియుత ఎన్నికల నిర్వహణలో ప్రజలు బాగాస్వాముల వ్వాలన్నారు.అపరిచితుల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు.పోలీసులు,పలువురు గ్రామస్తులు హజరయ్యారు.

## నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలి



నవ తెలంగాణ- గజ్వేల్

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిని నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని గజ్వేల్ ముదిరాజ్ సంఘం నాయకులు గుంటుకు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు ముదిరాజ్ సంఘం నాయకులు గజ్వేల్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం కు చెందిన మధును పార్లమెంటుకు పంపాలనే కృషితో పనిచేస్తున్నామని ఆయన అన్నారు. అన్ని మండలాల నుండి తీర్మానాలు వస్తున్నాయని ఆయన చెప్పారు. ముదిరాజ్ సామాజిక వర్గం ఢిల్లీలో తమ వానిని వినిపించేలా స్థానికంగా పార్లమెంటు సభ్యులుగా నీళ్ల మొదలు గెలిపించి సత్తా చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నరసయ్య, రాజు, పిట్ల సాయి బాబా, శ్రీరామ్ నర్సింలు, బాలేష్, జంగడి శ్రీనివాస్, తలారి బిక్షపతి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అంతా తూచ్... లెక్కల్లో బొక్కలెన్నో...

- యాక్షన్ ప్లాన్ మార్చి కలెక్టర్‌ను ఏమార్చి
- బిబిబిపి స్కీంలో రూ. 9 లక్షల డ్రా
- ఉద్యోగ నియామకాల్లో చేతివాటం
- అద్దెకార్ల పేరిట బిల్లులు స్వాహా
- అందినకాడికి దండుకుంటున్న అధికారులు
- విచారణ జరిపితే వెలుగులోకి మరిన్ని అక్రమాలు

నవతెలంగాణ-మెదక్

కంచే చేను మేసింది అన్న చందంగా తయారైంది ఆ శాఖ అధికారుల తీరు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో మిగులుబాటు చర్యలకు పాల్పడుతూ ప్రభుత్వ సంకల్పానికి గండికొడుతున్నారు. స్కీముల్లో స్కాంలు చేస్తూ.. ఉద్యోగ నియామకాల్లో చేతివాటం ప్రదర్శిస్తూ, దొంగ బిల్లులతో అందినకాడికి దండుకుంటున్నారు. సంబంధిత శాఖ కమిషనర్, స్థానిక కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపి సమగ్ర విచారణ జరిపితే అక్రమాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి.

బాలికలు, మహిళల భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై నిరంతరం పర్యవేక్షించేటువంటి మహిళా సంక్షేమ శాఖలో అవినీతి రాజ్యమేలుతుంది. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని ప్రచారం చేయడంలో అధికారులు "మమా అనిపించేస్తుంద్రు" అనే శీర్షికను గత నెల 29న నవతెలంగాణ ప్రచురితం చేసిన విషయం విదితమే. అయితే ఆ శాఖ జిల్లా అధికారి బ్రహ్మాజీ ఇచ్చిన వివరణ అంతా తూచ్ అని లెక్కల్లో బొక్కలెన్నో ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారికి సన్మానాలు, ఒకే పాప ఉంటే ప్రోత్సాహక బహుమతులు ఇచ్చామని, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్కులను నేర్పిస్తున్నామని, అవగాహన ర్యాలీల నిర్వహణ, ప్రచార బోర్డులు, వాల్ పెయింటింగ్స్‌లకు రూ. 5లక్షలు ఖర్చు పెట్టామని చెప్పిన అధికారి మాటల్లో వాస్తవాలు లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ఆ శాఖలో జరుగుతున్న అవినీతి బాగోతాలపై కొందరు బహిరంగంగానే చర్చించుకోవడం కొసమెరుపు. అయితే పరిస్థితులను బట్టి సమయం వచ్చినప్పుడు ఆ శాఖ కమిషనర్‌కు పూర్తి ఆధారాలతో సహా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో ఆ శాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఇద్దరు మహిళా అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.

### రూ. 5 లక్షలు కాదు రూ. 9 లక్షలు డ్రా

2023-24 సంవత్సరానికిగాను మెదక్ జిల్లాకు గత ఏడాది జూన్‌లో భేటీ బచావో భేటీ పడావో పథకాన్ని ఎంపిక చేశారు. ఇందుకోసం కేటాయించిన రూ. 20 లక్షల నిధుల్లో ఇప్పటి వరకు కేవలం రూ.5 లక్షలు మాత్రమే ఉపయోగించినట్లు సంబంధిత అధికారి చెప్పారు. కానీ వాస్తవానికి రూ. 9 లక్షలను ఆ ఖాతా నుంచి డ్రా చేసినట్లు సమాచారం.

- ఇదిలాఉంటే బిబిబిపి పథకానికి సంబంధించి రెండు వేర్వేరు ఆక్షన్ ప్లాన్‌ను తయారు చేసి అప్పటి కలెక్టర్ రాజర్షి షాను ఏమార్చి ఫైల్‌పై సంతకాలు చేయించుకున్నట్లు ఆరోపణలున్నాయి.
- మెదక్ పట్టణంలోని వైస్రాయ్ గార్డెన్స్‌లో ఫిబ్రవరి 12 న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఖర్చులు నెహ్రూ యువ కేంద్రమే భరించింది. కానీ ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెళ్లిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు మాక్ పార్లమెంట్ చేసినట్లు బ్యానర్ ఏర్పాటు చేసి ఫోటోలు దిగి రూ.55 వేలు ఖర్చు అయిందని బిల్ వేసి డబ్బులను డ్రా చేసినట్లు ఆరోపణలున్నాయి. ఆ డబ్బులను సైతం ఆ శాఖలో పనిచేసే జిల్లా కో ఆర్డినేటర్‌కు ఆన్‌లైన్ ద్వారా పంపి తిరిగి తీసుకున్నట్లు తెలుస్తోంది.
- పండుగ వాతావరణంలో నిర్వహించాల్సిన జాతీయ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను తూతూ మంత్రంగా జరిపించి ఎక్కువగా బిల్ వేసినట్లు విమర్శలున్నాయి.
- బిబిబిపి పథకం అవగాహన కోసం ఏర్పాటు చేయాల్సిన పోస్టర్స్ ప్రింటింగ్‌కు బిల్లులను ఎక్కువ మొత్తంలో పెట్టినట్లు తెలిసింది.
- కంప్యూటర్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సుల్లో పిల్లల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ ఎక్కువ చూపుతున్నట్లు సమాచారం.
- అదేవిధంగా ఆ శాఖలో జరిగిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల్లో అక్కడ పనిచేసే అధికారులు చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగ నియామకం కోసం కొందరి నుంచి వేలల్లో ముడుపులు అందుకున్నట్లు వినికిడి.
- అద్దెకార్లు, 1098 వాహనాల్లో అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని రామాయంపేట, మెదక్ ప్రాజెక్టులకు ఒక్కరే సిడిపివో ఉన్నారు. అయితే రెండు చోట్ల ఉన్న కార్లను వాడుతున్నట్లు బిల్ చేస్తున్నట్లు సమాచారం. అద్దె కార్లు, 1098 వాహనాల్లో డీజిల్ పేరిట ప్రతీ నెలా దోపిడీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
- అదేవిధంగా పాత కలెక్టరేట్ నుంచి కొత్త కలెక్టరేట్‌కు మారిన సమయంలో డిడబ్ల్యుఓ కార్యాలయంలో ఐసిపిఎస్ క్యాబిన్‌ను పాతదాన్నే ఏర్పాటుచేసి రూ. 36 వేల బిల్ వేసినట్లు తెలుస్తోంది.
- బాలసదనంలోని పిల్లలకు ట్యూషన్ చెప్పారని ఓ టీచర్ అకౌంట్‌లో రూ. 46 వేల చెక్ వేసి బిల్స్ పెట్టి తిరిగి అధికారులు తీసుకున్నట్లు ఆరోణలున్నాయి.

### ఆరోపణల్లో నిజం లేదు:



తమ శాఖలో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణల్లో నిజం లేదు. భేటీ బచావో భేటీ పడావో పథకంలో ఎలాంటి అవకతవకలు జరుగలేవు. ఉద్యోగ నియామకాలు కలెక్టర్ సమక్షంలో పారదర్శకంగా జరిగాయి. అద్దె కార్ల బిల్లుల విషయం, బాలసదనం విషయంలో విచారణ జరుపుతాం. మాక్ పార్లమెంట్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జరిగినప్పటికీ ఫంక్షన్ హాల్ కు రూ. 9 వేలను ఇవ్వడం జరిగింది.

- బ్రహ్మాజీ, మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి, మెదక్.

# త్రాగు నీటి సమస్య తలెత్తనీయొద్దు

- రెండు రోజుల్లో యాక్షన్ ప్లాన్ తయారుచేయాలి
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- గ్రామాల్లో నర్సరీల రక్షణ బాధ్యత కార్యదర్శులదే
- ఉపాధి హామీ కూలీలు ఉదయం 11లోపే పని చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






నవతెలంగాణ-మెదక్

మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తనీయకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు చేపట్టే చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామ పంచాయితీలలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పని చేయకుండా ఉన్న బోర్లు, చేతి పంపులు, మంచినీటి పైపులైన్లు, లీకేజి మరమ్మత్తులను, నూతన పైపు లైన్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరు అందించాలన్నారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బంది వస్తే తక్షణమే తన దృష్టికి తేవాలని తెలిపారు. గ్రామాల్లో ప్రైవేటు బోర్లు, బావులు ఇతర నీటి వనరుల వివరాలు సేకరించి నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో వాటి ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, గ్రామంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల సామర్థ్యం ఎంత, ఎన్ని గంటలు బోర్ల నుంచి ట్యాంకులు నింపవచ్చు అనే అంశాలపై ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమగ్రమైన అవగాహన ఉండాలని తెలిపారు. వేసవి కాలం ముగిసేంత వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రానీయకుండా ఉండాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, మరమ్మత్తులకు వినియోగించే సామగ్రి నాణ్యత ఉండాలని తెలిపారు. అదేవిధంగా వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలియజేశారు. చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 నుంచి 11 వరకు పని చేయాలన్నారు. ఉపాధి హామీ పని జరిగే ప్రదేశాల్లో త్రాగునీరు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కచ్చితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి శ్రీరామ్, డీఆర్డీఏ శ్రీనివాస్ రావు, డిపివో యాదయ్య, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్ సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలం తెచ్చింది కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

- ఎండిన పంటకు రూ.25 వేల నష్టపరిహారమివ్వాలి
- క్వింటాల్ ధాన్యం పై రూ. 500 బోనస్ ఇవ్వాలి
- జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత, ఎమ్మెల్యే సునితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-మెదక్

భూగర్భజలాలు తగ్గిపోయి పంటలు ఎండిపోయి రైతులు, ప్రజలు అవస్థలు పడుతున్నారని, ఇది కాలం తెచ్చిన కరువు కాదని అవగాహన రాహిత్యమైన కాంగ్రెస్ పాలన తీసుకొచ్చిన కరువు అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డిలు కలెక్టర్ రాహుల్ రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైనట్లు తెలిపారు. కాంగ్రెస్ 100 రోజుల పాలనలో మౌనంగా ఉన్నామని, అయినా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేవని తెలిపారు. మూడు నెలల కాంగ్రెస్ పాలనలో రైతుల చరిత్ర తిరగబడి దుర్భరంగా మారిందని తెలిపారు. ఈ విషయంలో మాజీ సీఎం కేసీఆర్ పలుమార్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు గుర్తు చేశారు. దేశానికి వెన్నెముక అయిన రైతులను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల కళ్ళల్లో కన్నీళ్లను చూస్తూ ఊరుకోలేమని, బరువెక్కిన రైతు గుండెలకు బాసటగా నిలిచి రైతాంగం పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఉంటామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 9 వరకు రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతు బంధు ఇవ్వకుండా చేతులెత్తేశారని, రైతు పండించిన పంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాల్ ధాన్యంపై 500 బోనస్ ఇస్తే రైతులకు కొంత ఊరట లభిస్తుందన్నారు. కానీ ప్రభుత్వ పనితీరు చూస్తుంటే ఈ సీజన్లో బోనస్ అమలు కష్టమే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అవగాహన రాహిత్యం వలన రాష్ట్రంలో కరెంట్ సరిగ్గా ఇవ్వలేక, భూగర్భ జలాలు ఎండిపోయి, కాలువలను మెయింటైన్ చేయక, సమయానికి నీళ్ళు ఇవ్వక పంటలు ఎండిపోయి కరువు పరిస్థితి ఏర్పడిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా నిలిచి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి రైతాంగానికి పెద్దపీట వేశారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయం ఇవ్వాలని, నాణ్యమైన కరెంటు సాగునీరు అందించాలని, పండించిన పంటకు బోనస్ ఇస్తూ గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ యం.లావణ్య రెడ్డి, ఎంపీపీ ఫోరం అధ్యక్షులు హరికృష్ణ, మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ, గ్రంథాలయ చైర్మన్లు బట్టి జగపతి, చంద్ర గౌడ్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు, పాపన్నపేట, చిన్న శంకరంపేట మండలాల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, పట్లూరి రాజు, కొల్చారం, చిలిపిచెడు ఎంపీపీలు మంజుల కాశీనాథ్ వినోద దుర్గారెడ్డి నాయకులు అశోక్, లింగ రెడ్డి, బాగారెడ్డి, చంద్రకళ, రవి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే రెవెన్యూ డివిజన్, పనులన్నీ మెదక్ డివిజన్‌లోనే




నవతెలంగాణ-నిజాంపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో నూతనంగా రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసింది. అందులో భాగంగానే రామాయంపేటను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి దాదాపు 6 నెలలు అవుతున్నది. పేరుకు మాత్రమే రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించారని పనులు మాత్రం అన్ని మెదక్ రెవెన్యూ డివిజన్‌లోనే జరుగుతున్నాయని నిజాంపేట మండల ప్రజలు వాపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు హంగు ఆర్భాటాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసింది. కానీ రెవెన్యూ డివిజన్‌లో పని చేయాల్సిన అధికారులను నియమించడం లో విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్ ప్రారంభం రోజు రెవెన్యూ అడ్మినిస్ట్రేటివ్. ఆర్డీఓ ఉండాల్సిన చోట కేవలం ఇద్దరూ అటెండర్‌లు మాత్రమే డ్యూటీ చేస్తున్నారు. సాధించుకున్న రెవెన్యూ డివిజన్ లో రెవెన్యూ కార్యకలాపాలు ఏమి జరగక మళ్ళీ మెదక్‌కే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. రెవెన్యూ డివిజన్ సాధన సమితి పేరుతో రెండు దఫాలుగా నిరాహారదీక్షలు.. అలుపెరుగని పోరాటం చేసి..కొట్లాడి సాధించుకున్నారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్‌ను మొదటి సారి 184 రోజులు, రెండోసారి 150 రోజుల పాటు ఎండనక వాననక అన్ని వర్గాల వారు, సంఘాల ప్రతినిధులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు ఆర్డీఓ కార్యాలయం, డిగ్రీ కాలేజిని స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, అప్పటి కలెక్టర్ రాజర్షి షాతో కలసి ప్రారంభించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంకు పూర్తి స్థాయి అధికారిని నియమించాలని.. ఇక్కడి నుంచే పాలన పనులు సాగాలని పలువురు నిజాంపేట వాసులు కోరుతున్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలను రామాయంపేటలోనే ఏర్పాటుచేసి నిజాంపేట మండల ప్రజల కష్టాలను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పోలీస్ స్టేషన్ కు పోవాలంటే జలగల్లా....



నవ తెలంగాణ - మిరు దొడ్డి

రక్షణ కోసం పోలీస్ స్టేషన్కు పోవాలంటే జలగల్లా పోలీసులే పీల్చుకు తింటున్నారని బి ఆర్ ఎస్ నాయకుడు ఐలయ్య ఆరోపించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏదైనా ఫిర్యాదు పై పోలీస్ స్టేషన్కు వెళ్తే డబ్బులు ఇస్తేనే కానీ పోలీసులు స్పందించడం లేదని ఆరోపించారు. హెూలీ పండుగ రోజున రైతులు వ్యవసాయ పొలం వద్ద కల్లు, కూల్ డ్రింక్స్ తాగుతుండగా ఫోటోలు తీసి గ్రూప్ లలో షేర్ చేసి పోలీసులు మానసికంగా వేధించడం జరిగిందన్నారు. డబ్బులు అడిగితే ఇవ్వనందుకే పోలీసులు వారిని గ్రామంలోని వాట్సాప్ గ్రూప్ లలో ఫోటోలు వేసి మానసికంగా వేధించడం జరిగిందని తెలిపారు. మిరుదొడ్డి వైన్స్ ల వద్ద చిరు వ్యాపారులను సైతం వేధించి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కోసం వచ్చిన బాధితులను జిరాక్స్ సెంటర్, హెూటలలో డబ్బులు కట్టాలని వేధించడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేయడం కోసం పోలీస్ స్టేషన్కు వెళితే జేబులు కాజేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీస్ స్టేషన్లో వసూళ్లకు పాల్పడే వారిపై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని ధర్మారం, సలాక్ పూర్, గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను. మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్, పిఎసిఎస్ సీఈవో బోయిని శ్రీధర్, తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఆయన కోరారు. రైతులు తాలు లేకుండా నాణ్యమైన వడ్లను తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాజా మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి అశోక్, రైతులు బోకూరి వెంకట్ రెడ్డి, బొంగురం శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పల్లపు వెంకటయ్య, కనకా రెడ్డి, భూపతి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## ధర్మారంలో ఉపాధి హామీ పనుల పరిశీలన



నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని ధర్మారం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్, మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి చదును చేస్తున్న పనులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుండి కూలీలకు ప్రభుత్వం పెంచిన కూలీ రేట్లు వర్తిస్తాయని ఆయన తెలిపారు. పెంచిన కొత్త కూలీ రేట్ల ప్రకారం రోజుకు 300 రూపాయలు ఒక కూలికి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాజా మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణ ప్రజలందరూ 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఈ నెల చివరిలోపు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆస్తి, నీటి పన్నును చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ ఫీజులు సంబంధిత బిల్ కలెక్టర్‌కి, మున్సిపల్ ఆఫీస్‌లోని కౌంటర్‌లో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి కొత్త కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గిరవేణి స్వామీ తండ్రి కొమురయ్య ఈ మధ్యకాలంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. అనంతరం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. చిన్న చిన్న సమస్యలకే ప్రాణాలు తీసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గుడాటిపల్లి మాజీ సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాండ్రాల దాము, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, రాగి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను చెడు అలవాట్లకు దగ్గర చేయడం సిగ్గు చేటు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిన్న కుమారుడు కొమ్మూరి రాకేష్ రెడ్డి సోమవారం పుట్టినరోజు వేడుకలు జల్సాలతో నిర్వహించుకోవడం విడ్డురంగా ఉందని, ఈ పద్ధతి ద్వారా యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని ఈ పద్ధతిని మార్చుకోవాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, డివైఎఫ్ఐ సంఘాల సమావేశం రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిన్న కుమారుడు రాకేష్ రెడ్డి తన స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం యువకులను ప్రలోభాలకు గురి చేస్తూ తన పుట్టిన రోజు వేడుకలను చేర్యాలలోని ఓ హెూటల్లో విందులు ఏర్పాటు చేసి వారిని తాగుడుకు బానిసలుగా చేసి చేర్యాల ప్రాంత యువకులను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. తప్పుడు పద్ధతిలో చెడు మార్గానికి తీసుకెళ్లి తన కుటుంబ రాజకీయ అవసరాల కోసం చేర్యాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. 2020-21లో గతంలో రాకేష్ రెడ్డి కొమురవెల్లి దేవస్థానం వద్ద మల్లన్న చెరువు కాంట్రాక్టు విషయంలో కూడా రాకేష్ రెడ్డికి రూ. 2 కోట్ల 96 లక్షల పనులు చేయకుండానే బిల్లుల తీసుకున్న ఘనుడు రాకేశ్ రెడ్డి అని విమర్శించారు. రాకేశ్ రెడ్డి పెద్ద అవినీతి పరుడని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విర్రవిగుతూ యువరాజుగా వ్యవహరిస్తు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ అక్రమాల ద్వారా వచ్చిన డబ్బులు జల్సాలకు వాడుతు యువతను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతాప్ రెడ్డి కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నాడని చేర్యాల ప్రజలు కుటుంబ రాజకీయలను సహించరని కుటుంబ రాజకీయాలను ప్రజలు తరిమి కొడుతారని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా చూస్తున్నారని కాని చేర్యాల ప్రాంత ప్రజలు చైతన్యవంతులు కుటుంబ రాజకీయాలకు చేర్యాల ప్రాంత ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐ, డివైఎస్ ఐ, కెవిపిఎస్ జిల్లా నాయకులు తడూరి భరత్, ప్రవీణ్,చరణ్,శ్రీనివాస్, యశ్వంత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్న హరీష్ రావు

- కాలం కలిసి రాక కరువొస్తే కాంగ్రెస్ కరువు అంటూ దుష్ప్రచారం.
- ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ జైలుకు వెళ్లడం ఖాయం.
- రెండు రోజుల్లో గిన్నీ బ్యాగుల తెప్పించి సన్ ఫ్లవర్ కొనుగోలు చేస్తాం.
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్
- చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

పదేండ్లు మంత్రిగా పని చేసిన హరీష్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని కాంగ్రె స్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం తొగుట మార్కెట్ యార్డులో ఉన్న సన్ ఫ్లవర్‌ను పరిశీలించారు. కొనుగోళ్లపై నెలకొన్న ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలంలో సాధారణ వర్ష పాతంకన్నా తక్కువగా వర్షాలు కురవడంతో ప్రస్తుత యాసంగిలో నీటి కొరత ఏర్పడిందన్నారు. 70 శాతం తక్కువగా వర్షపాతం నమోదు అయితే పదేండ్లు మంత్రిగా పని చేసిన హరీష్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను కాంగ్రెస్ తెచ్చిన కరువుగా ప్రజలను మభ్యపెట్టాలని చూడటం విడ్డూరంగా ఉందన్నారు. సన్ ఫ్లవర్ కొనుగోలు చేయడానికి గన్ని బ్యాగుల కొరత ఏర్పడటంతో మార్కెటింగ్ డిఎంతో సమస్యను పరిష్కరిస్తామన్నారు. రెండు, మూడు రోజుల్లో బ్యాగుల అందుబాటులోకి వస్తాయని, రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో సన్ ఫ్లవర్ కొనుగోల్లు చేయకుండా అప్పటి ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతులకు ఎలాంటి కష్టాలు రాకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. రెండు రోజుల క్రితం తాను మంత్రులను కలిసి మల్లన్న సాగర్ నుంచి కూడవెల్లి వాగులో నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులకు సాగు నీటి ఇబ్బంది తొలగించాలని కోరడంతో స్పందించిన మంత్రులు నీటిపారుదల అధికారులతో కూడవెల్లి వాగు లోకి నీటిని విడుదల చేశారన్నారు. తన డ్రామాలతో ప్రజలను మభ్యపెట్టే హరీష్ రావు కూడావెల్లి వాగులోకి నీటిని విడుదల చేస్తున్న విషయాన్ని అధికారుల ద్వారా తెలుసుకొని నీరు విడుదల చేయకపోతే తానే నీరు విడుదల చేయించుకుంటా మంటూ దొంగ డ్రామాలు ఆడుతూ ప్రజల మెప్పు పొందే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాష్ట్రంలో పోన్ ట్యాపింగ్ చేసి మోసపూరిత పరి పాలన చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం తన పోన్ సైతం ట్యాపింగ్ చేశారని, అందులో హరీష్ రావు ముఖ్య పాత్ర ఉందని అన్నారు. ఈ విషయంలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరడమే కాకుండా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తుక్కపూర్, తొగుట మాజీ సర్పంచ్‌లు చెరుకు విజయ్ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సిద్ది శ్రీ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు జక్కని బాబు, నాయకులు, యెన్నం భూపాల్ రెడ్డి, భూస నిరం జన్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, కుంభల రవి, ఆన్సర్, నర్సిహ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, భారత్, రైతులు తదితరుల పాల్గొన్నారు.



# ఖాజిపూర్ ఘటనలో ముదిరాజ్ లదే విజయం

- హై కోర్ట్‌లో వాదనలు వినిపించిన అడ్వకేట్ డీఎల్ పండు ముదిరాజ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ముదిరాజులను గ్రామంలో చెరువు పట్ల కుల బహిష్కరణ చేయడం సరికాదని హైకోర్టు న్యాయవాది పులి దేవేందర్ అన్నారు. మంగళవారం హై కోర్ట్ కి వెళ్లి మద్దతు తెలిపిన మెపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. అక్బర్ పేట ,భూంపల్లి మండలం ,ఖాజిపూర గ్రామానికి చెందిన ముదిరాజ్‌లపై సబభ్యత్వాల విషయంలో రాజకీయ నాయకులు ఒత్తిడి వలన ముదిరాజ్‌లను గ్రామం బహిష్కరణ (సహాయ నిరాకరణ) చేసిన విషయం విదితమే. ఈ విషయమై మంగళ వారం హై కోర్ట్‌లో వాదనలను ముదిరాజ్ ల పక్షాన వింపించిన గౌరవ హై కోర్ట్ అడ్వకేట్ పాండు ముదిరాజ్ తెలిపారు. ఈ వాదనలో ఫిషింగ్ రైట్స్ ముదిరాజ్‌లకే అని వాదనలు వినిపించి ఖాజి పూర్ గ్రామంలో ని ముదిరాజ్‌లకు సభ్యత్వాలు ఇచ్చే విధంగా పాండు ప్రభుత్వ న్యాయావాది ముందు వాదనలు వినిపించినారు. ఈ వాదనలకు సంతృప్తి చెందిన జడ్జి ముదిరాజ్‌లకు అనుకూలంగా తీర్పు వెలువరించడం జరిగిందని మెపా - ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ విషయంపై ఖాజీపూర్ గ్రామ ముదిరాజ్‌ల పక్షాన ముదిరాజ్‌లకు మద్దతుగా హైకోర్ట్‌లో మెపా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు పెండెల గణేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి పిట్ల భూపతి ముదిరాజ్‌లతో పాటు మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, న్యాయవాది శివ,ఈర్ల చెరాలు, అన్నే బోయిన రవీందర్,రమేష్ లతో పాటు ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# బహుజనులకు ఆదర్శ ప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సామాజిక ఉద్యమకారుడు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న బహుజనులకు ఆదర్శప్రాయుడని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బలహీన వర్గాల మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో కుల గణన సర్వే చేపట్టామన్నారు. ఇప్పటికే 17 కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఆర్థికంగా నిధులు ఇచ్చి ,సామాజికంగా, ఆర్థికంగా ఉపాధి అవకాశాలు, రాజకీయంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. బడుగు బలహీన వర్గాల మేధావులు సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో మార్పు రావాలన్న అందరు సర్వాయి పాపన్న ఆలోచనతో ముందుకు రావాలని కోరారు. సామాజిక స్ఫూర్తి దాత ఉద్యమకారుడు ఆయన ఆలోచనలను వారసులుగా మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల అధ్యక్షుడు బంక చందు, చిత్తరి రవీందర్, వెన్నరాజు, బూరుగు కృష్ణస్వామి, తదితరులు పాల్గొన్నారు.


# నాడు రాజకీయాల్లో..నేడు పత్రిక రంగంలోకి..?

- పలువురు బీఆర్ఎస్ యువ నాయకులపై ఆరోపణలు
- గత ప్రభుత్వంలో చేసిన తప్పుల రక్షణకేనని విమర్శలు

నవతెలంగాణ-బెజ్జంకి

ఒకప్పుడు మీడియా రంగం ఎంతో విలువలతో కూడుకున్నది. కాని నేడు మీడియా రంగంలో కనీస అవగాహన, అర్హత లేని వారు సైతం అరగేట్రం చేస్తుండడంతో మీడియా రంగం మండలంలో భ్రష్టు పడుతోంది. గత ప్రభుత్వంలో స్థానిక రాజకీయ నాయకులకు అనుచరులుగా వ్యవహరించిన వారు, ప్రభుత్వం మారడంతోనే మీడియా రంగాన్ని ఎంచుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వంలో మాజీ ప్రజాప్రతినిధుల అండతో ఇష్టారాజ్యాంగ వ్యవహరించిన బీఆర్ఎస్ యువ నాయకులు నేడు అచేతన స్థితికి చేరడంతో మీడియా రంగంలో అరగేట్రం చేస్తున్నారని మండలంలోని పలువురు కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ అధికారంలోని ప్రజాప్రతినిధుల అండతో విచ్చలవిడిగా వ్యవహరించి తప్పులు చేసిన పలువురు యువ నాయకులు మీడియా రంగంలో చేరడం వారి చేసిన తప్పుల రక్షణకేనని కాంగ్రెస్ నాయకులు అగ్రహం వ్యక్తం చేశారు. నిస్వార్థ భావజాలంతో పనిచేసే మీడియా విలువలను స్వార్థ రాజకీయ ఆలోచనలో మీడియా రంగాన్ని భ్రష్టు పట్టించవద్దని.. గత ప్రభుత్వంలో పలువురు యువ నాయకులు ప్రజా సేవ పేరుతో చేసిన మోసాలు ఎప్పటికైనా బహిర్గతమవుతాయని కాంగ్రెస్ శ్రేణులు స్పష్టం చేస్తున్నారు.

# ఉన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేది తల్లిదండ్రులే



నవతెలంగాణ-గజ్వేల్

మన జన్మకు కారణం తల్లిదండ్రులేనని, ఆ తల్లిదండ్రులే మొదటి గురువులని మన జీవిత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేది వారేనని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎజాజ్ అహ్మద్ తెలిపారు. గజ్వేల్ మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస యూనిట్ 1 స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ఆరవ రోజు వాలంటీర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంతకాలం జీవించామని కాకుండా ఎంత గొప్ప వ్యక్తిత్వంతో జీవించామన్నదే ముఖ్యమని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో చేసే పనులు మనల్ని అందరి కంటే ముందు వరుసలో నిలబెడుతుందని, జీవితంలో రాణించాలంటే చదువు ఒక్కటే సరిపోదని, ఉన్నత వ్యక్తిత్వం కూడా కలిగి ఉండాలని హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు లెఫ్టినెంట్ డా.. ఎం. భవాని, సుంచు రాజు, సాయి క్రిష్ణ , కైలాష్, రాజశేఖర్ , విష్ణు మూర్తి, తిరుపతి, గ్రామస్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి



నవతెలంగాణ-మర్కుక్

పాడి రైతులు వేసవిని దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని మర్కుక్ మండల పశువైద్యాదికారి డా.రమేశ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో పాడి రైతు రాజన్నగారి శ్రీకాంత్ రెడ్డి డైరీఫామ్‌ను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. సోమవారం పాడి రైతు శ్రీకాంత్ ఆవు మృతి చెందిందని, డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిందనడంలో ఆవాస్తవమన్నారు. శ్రీకాంత్ రెడ్డి ఆవుకు ప్రతిరోజు ట్రీట్‌మెంట్ చేశామన్నారు. పాడి రైతు తప్పనిసరిగా గాలి కుంటు టీకాలు వేయించాలన్నారు. మర్కుక్‌లో పశువైద్యశాలకు భవనం, విద్యుత్ సరపరా లేకపోవడంతో ఫ్రిజ్‌లో మందులను నిల్వ ఉంచలేక పోతున్నామన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం అంక్షాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బూసిరెడ్డి రవీందర్ రెడ్డి తల్లి ఈ మధ్యనే అనారోగ్యంతో చనిపోయారు. మంగళవారం వారి కుటుంబ సభ్యులను మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, సొసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్, ఎంపీటీసి బెదురు తిరుపతి, తాజా, మాజీ సర్పంచ్ పినకేశి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఘన సన్మానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామానికి దసనం శ్రీకర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఎంపికయ్యాడు. మంగళవారం ఎంపీటీసీ కొమిరే మల్లేశం, మాజీ సర్పంచ్ అన్నాడీ సత్య నారాయణ రెడ్డి విద్యార్థికి శాలువ కప్పి సన్మానించి అభినందించారు. స్థానికులు తడకపల్లి రవీందర్, శ్రీపాల్ పాల్గొన్నారు.

## పల్లె పహాడ్‌లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



నవతెలంగాణ-తొగుట

ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూయించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం అధ్యక్షులు కీసరి వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మల్లన్నసాగర్ ముంపు గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి అని కొనియాడారు. దొరల, అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కీసరి అశ గౌడ్, అల్వాల నర్స గౌడ్, కీసరి నరేష్ గౌడ్, గొల్లపల్లి నర్సింలు గౌడ్, గొల్ల పల్లి బాబుగౌడ్, కీసరి శేఖర్ గౌడ్, రంగా హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-దుబ్బాక

తమ వార్డులో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ 11 వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ ఇటీవలే జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్‌కు విన్నవించారు. కౌన్సిలర్ శ్రీజ శ్రీకాంత్ విజ్ఞప్తి మేరకు పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పరిశీలించారు. తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్,మిషన్ భగీరథ డీఈ విక్రమ్ గౌడ్‌లను ఆదేశించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు నందాల శ్రీకాంత్, కూరపాటి వెంకటేష్ పలువురున్నారు.

## గజ్వేల్ సమావేశానికి తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కొండపాక

గజ్వేల్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి కొండపాక మండలం నుంచి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ నుంచి నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన రిపోర్టర్ యాదగిరి తండ్రి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ మంగళవారం పరామ ర్శించారు. వెంకటయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయనతోపాటు ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ తదితరులు ఉన్నారు.

## ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌కు శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు



నవతెలంగాణ-తొగుట

ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్‌కు చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఏపీజీవీబీ బ్యాంక్ నూతన భవనంలోకి మార్చబడిన సందర్భంగా బ్యాంక్ మేనేజర్‌కు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు విజ య్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సిద్ధి శ్రీనకర్ రెడ్డి, నాయకులు జక్కని బాబు, యెన్నం భూపాల్ రెడ్డి, భూసా నిరం జన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుంభల రవి, ఆన్సర్, నర్సి హ్మారెడ్డి, మధుసూదన్ రెడ్డి, భరత్, రైతులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో విశ్వశాంతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నెంటూర్ గ్రామంలోని విశ్వశాంతి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు ఈ అభ్యాస్ అకాడమీ వారు నిర్వహించే రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ ఐ.ఐ.టీ. పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. పాల్గొన్నవారిలో 22 మంది విద్యార్థులు అవార్డును సాధించారు. మొదటి బహుమతి 10 మంది విద్యార్థులు రెండో బహుమతి 7 మంది విద్యార్థులు మూడో బహుమతి 5 మంది విద్యార్థులు అవార్డులు గెలుచుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలైన డాక్టర్ ఎల్. రవికుమార్, డాక్టర్ ఎం. హరినాథ్ చేతులమీదుగా భారతి విద్యభవన్ వేదికపై విద్యార్థులు అవార్డులను అందుకున్నారు. తమ విద్యార్థులు సాధించిన విజయానికి తమకు ఎంతో గర్వముగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ దయాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవి అన్నారు. అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను సాదించని అన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



నవతెలంగాణ-కొండపాక

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని కొండపాకలో గౌడ సంఘం సభ్యులు తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ అంబటి బాలచంద్రం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో, ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి, బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని ఆయన పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో కొండపాక గౌడ సంఘము సభ్యులు సింగాటం రాములు గౌడ్, మారబోయిన రాములు గౌడ్ ,కొడకండ్ల యాదయ్యా గౌడ్, కొడకండ్ల భిక్షపతి గౌడ్, ముస్త్యాల రమేష్ గౌడ్, అంబటి నర్సింలు గౌడ్, మంచాల నర్సిములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి




- ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి నాచారం శేఖర్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ డివిజన్ ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం డివిజన్ కార్యదర్శి నాచారం శేఖర్ మాట్లాడుతూ బుధవారం జరుగబోయే ఎస్ఎఫ్ఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో నూతన కమిటీ ఎన్నుకొని సిద్దిపేట జిల్లాలో విద్యార్థుల సమస్యలకోసం సమరశీల పోరాటంలో ముందుంటామన్నారు. గత మహాసభ నుంచి ఇప్పటి వరకు అనేక సమస్యలు వెలికి తీసి వాటిని పరిష్కారం చేసింది భారత విద్యార్థి ఫెడరేషన్ అన్నారు. ఈ మహాసభను విద్యార్థులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కోనేరు ప్రవీణ్, డివిజన్ ఉపాధ్యక్షులు ప్రణయ్, ప్రవీణ్ నాయకులు భారత్, యాదగిరి పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శ పాఠశాలలో అలరించిన వార్షికోత్సవ వేడుక



నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్నారుల ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రకరకాల వేషాధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. అలాగే యూట్యూబ్ స్టార్ సుమన్‌గౌడ్, రవళి, సత్తులు, సాయితోట్ల పాట ఫెమ్ మల్లేష్, ఫోక్ సాంగ్ సింగర్ ఒల్లాల వాణిలు కార్యక్రమానికి హాజరై మరింత ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అంజయ్య, ప్రిన్సిపాల్ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.